ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 340 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 18 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## తెలుగు వర్సిటీకి
# సురవరం ప్రతాపరెడ్డి పేరు



**బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ**
**చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు**
**కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ సూచన**

**హైదరాబాద్, మార్చి 17 (ప్రభాత ఉదయం):** తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో ..మిగతా 2లో



## ఉగ్రవాదంపై
# ఉమ్మడి పోరు
### భారత్-న్యూజిలాండ్ నిర్ణయం

**న్యూఢిల్లీ, మార్చి 17 (ప్రభాత ఉదయం):** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోఫర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉభయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ఠ సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్ పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

**తానే నాయకత్వం వహిస్తానన్న సీఎం రేవంత్**
**అసెంబ్లీ బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం**
**ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బీఆర్ఎస్**



**హైదరాబాద్, మార్చి 17 (ప్రభాత ఉదయం):** రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు ..మిగతా 2లో

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు
### అక్బరుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్,మార్చి17(ఆర్ఎన్ఎ):** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం ..మిగతా 2లో

## పురుడు పోసుకున్న
# రాజీవ్ యువవికాసం

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు**
**సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత**
**లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్, మార్చి 17 (ప్రభాత ఉదయం):** రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ..మిగతా 2లో

# అమెరికాలో రోడ్డు ప్రమాదం
### ముగ్గురు తెలంగాణ వాసుల మృతి



**న్యూయార్క్, మార్చి 17 (ప్రభాత ఉదయం):** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి ( 35 ) ఆమె కుమారుడు హార్విన్ ( 6 ), అత్త సునీత ( 56 ) అని సమాచారం. ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు .కారు, ట్రక్కును ఢీకొండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాలనుండి అమెరికాలో నివాసం ఉంటున్నారని బంధువులు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## తెలంగాణ ప్రతినిధుల
# లేఖలకు ఆమోదం 2
**వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడీ అనుమతి**



**ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు**
# ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం..
**ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం**
**డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, మార్చి 17 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ..మిగతా 2లో




# వర్గ పోరుతో నడిగడ్డ అభివృద్ధి నాశనం

**ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దల అసమర్థతతో కూరుకుపోతున్న నడిగడ్డ.**

**రిజర్వాయర్ల నుండి రైతులకు సాగునీరు ఇవ్వని దుస్థితిలో కాంగ్రెస్ పాలన.**

**విలేకరుల సమావేశంలో పాల్గొన్న గొంగళ్ళ రంజిత్ కుమార్..**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి27(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీలో నడిగడ్డ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా వర్గపోరుతో నడిగడ్డ ప్రాంతాన్ని కాంగ్రెస్ పార్టీ స్థానిక శాసనసభ్యులు మరియు పార్టీ పెద్దలు నాశనం చేస్తున్న దృశ్యం కనువిప్పుగా మారిందని విలేకరుల సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు.

**ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...**

నడిగడ్డ ప్రాంతంలో ఉన్న గద్వాల నియోజకవర్గ సమస్యలను అధికార పార్టీ దృష్టికి తీసుకెళ్లకుండా అభివృద్ధిని గద్వాల శాసనసభ్యులు మరియు పార్టీ పెద్దలు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నడిగడ్డ రైతులు పంటలు వేసుకున్నా ఇప్పటివరకు సాగునీరు అందించకుండా రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా సమస్యను పరిష్కరించకుండా ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గ పోరుతో కొనసాగుతున్నారని మండిపడ్డారు.

గతంలో అప్పటి ప్రభుత్వంలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా అట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఇప్పటికీ అదే లీకేజీతో సాగునీరు అందించ లేనటువంటి దుస్థితిలో కొనసాగుతున్నారని తెలిపారు.

99 ప్యాకేజీ మరియు 104 ప్యాకేజీ కాంట్రాక్టర్ గా ఎమ్మెల్యే ఉన్నారని మరి అట్టి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదో జిల్లా ప్రజలు కూడా స్థానిక ఎమ్మెల్యే గారిని అడగాల్సిన అవసరం ఉందని అన్నారు.


గద్వాల ఎమ్మెల్యే నిజంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లయితే మీ సీఎం రేవంత్ రెడ్డి తో ఎందుకు ఈ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించడం లేదో తెలపాలని, లేదా ప్రతిపక్షంలో ఉన్నట్లయితే ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు.

గతంలో అనేక మంది రైతులు వేల ఎకరాలను కోల్పోతే,నష్టాల ఊబిలో కూర్కుపోతున్న రైతన్నలకు మేలు చేయకుండా సమస్యలను పరిష్కరించకుండా, రైతులు ఆవేదనను పట్టించుకోకుండా కేవలం మీరు ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు.

కాంట్రాక్టర్లు మీరే అయినప్పటికీ ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు లేని దుస్థితి నెలకొందని, నడిగడ్డలో విద్యా,వైద్యం, అభివృద్ధిపై పెడచెవిన పెడుతున్నారని, ప్రజల సమస్యలపై మీకు చిత్తశుద్ధి లేదని, నియోజకవర్గంలో అసమర్థత పాలనలో కొనసాగుతున్నారని, మీకు కేవలం అధికారం, డబ్బు, ఇసుక,మట్టి మాఫియాపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని తేల్చిచెప్పారు.

గత ఐదు సంవత్సరాల నుండి ఇప్పటివరకు ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీకి గురవుతున్నా సమస్యను పరిష్కారం చేయాల్సిన నాయకులు పట్టింపు లేకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులను మరియు జిల్లా ప్రజలను నిండా ముంచుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, గట్టు,మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, మునెప్ప, నాయకులు ఉప్పరి కృష్ణ, మీసాల కిష్టన్న, గోపాల్, వెంకటేష్, ఎమునప్ప, భూపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసు హన్మంతు నాయుడు**

గద్వాల ప్రతినిధి,మార్చి17(ప్రభాత ఉదయం) కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసు హన్మంతు నాయుడు అన్నారు. ధరూర్ మండలం జాంపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జంపిరెడ్డి రైలు ప్రమాదంలో మృతి చెందగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల విలువైన చెక్కును సోమవారం వారి కుటుంబ సభ్యులకు జిల్లా నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాసు హన్మంతునాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకు మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. బలమైన కార్యకర్తలున్న పార్టీ బీఆర్ఎస్ అని, ప్రమాద బీమా సభ్యత్వం ఉండడం వల్ల వారి కుటుంబానికి రూ. 2 లక్షలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనేష్, నూర్ పాషా, డి. శేఖర్ నాయుడు, శ్రీ రాములు, వెంకటేష్ నాయుడు, గంజీపేట రాజు, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, రాజు నాయుడు, తిరుమలేష్, రవీందర్, నక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

# ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం..

మొదటి పేజీ తరువాయి...

ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంపాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

## తెలుగు వర్సిటీకి

# సురవరం ప్రతాపరెడ్డి పేరు

మొదటి పేజీ తరువాయి...

భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఎపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు.



గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు.
దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు.
బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

మొదటి పేజీ తరువాయి...

నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు- ఉద్యోగాల కల్పనతో పాటు- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు- ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు-న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# బిసి రిజర్వేష్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు

# ఆమోదం

**వారానికి రెండు రోజులు బ్రేక్‌కు**

**టిటిడి అనుమతి**

**తిరుమల, మార్చి 17 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం, గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతి నిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

మొదటి పేజీ తరువాయి...

కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

# నేలను కాపాడుకోవాలి



ప్రొఫెసర్ ఎంఎస్ రెడ్డిని సన్మానిస్తున్న ప్లాంట్ పథాలజిస్ట్ అసోసియేషన్ ప్రతినిదులు



సెమినార్‌లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

బుద్వేల్, మార్చి17(ప్రభాత ఉదయం): నేల ను కాపాడుకుంటేనే మనుష్యుల ఆరోగ్యం బాగుంటుందని అమెరికలోని ఆబర్న్ విశ్వవిద్యాలయంకు చెందిన ప్రొఫెసర్ ఎం.ఎస్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ ఎం.ఎస్ రెడ్డి సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో సోమవారం దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పథాలజిస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అద్యాపకులు, విద్యార్థులనుద్దేశించి ప్రొఫెసర్ ఎం.ఎస్ రెడ్డి నూతన సుస్థిర వ్యవసాయ పద్ధతులు, ఆరోగ్యంపై ప్రయోజనాలు అనే అంశంపై ప్రసంగించారు. భూమిలో ఉండే సేంద్రీయ కార్బన్ పాటుగా మేలు చేసే సూక్ష్మజీవుల సంతతిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పథాలజీ ఆద్వర్యంలో ప్రొఫెసర్ ఎం.ఎస్ రెడ్డిని ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ డాక్టర్ ఝాన్సీరాణి. ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డాక్టర్ రాములు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి, ప్లాంట్ పథాలజీ విభాగం హెడ్ డాక్టర్ సుదాకర్, దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పథాలజీ డాక్టర్ బి.విద్యాసాగర్, డాకర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ కార్పొరేషన్‌లో మినీ స్టేడియం కోసం 5 ఎకరాల స్థలం కేటాయించండి: ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్, మార్చి 17 (ప్రభాత ఉదయం) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు నాలుగు లక్షల పైచిలుకు జనాభా గల కార్పొరేషన్ పరిధిలో ఉద్యోగస్తులు, వ్యాపారులు, చదువుకున్నవారు దేశం మొత్తం నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉన్నారు. శని, ఆదివారాలు పిల్లలు, పెద్దలు, క్రీడాకారులు ఆడుకోవడానికి, శారీరక వ్యాయామం కోసం ఎలాంటి ఆట స్థలం లేకపోవడం వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో మినీ స్టేడియం ఏర్పాటు చేసుకోవడం కొరకు 334/186లో స్థలం కేటాయించాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 454, 323 దుండిగల్ లావణ్య పట్టా భూముల్లో అక్రమంగా గెస్ట్ హౌస్ నిర్మాణదారులపై గతంలో నామమాత్ర పు చర్యలు తీసుకున్న మళ్లీ అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమి బోర్డు తొలగించడంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మూడు గెస్ట్ హౌస్ తక్షణమే చేసి 15 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. 166/9, బౌరంపేట్ లో సరైన ఎన్ఓసి లేకుండానే, సర్వే నెంబర్ 166/1 చెరువు వద్ద విలువైన ప్రభుత్వము అక్రమంగా ఎలాంటి రెవెన్యూ ఎన్ఓసి లేకుండా ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూమి 5 ఎకరాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా, నిజమైన రైతులు 166 సర్వే నెంబర్లు చిన్న చిన్న వ్యవసాయ అవసరాలకు నిర్మిస్తే కూల్చివేసి నోటీసులు ఇచ్చిన దుండిగల్ ఎంఆర్ఓ ద్వంద వైఖరి పై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, ఎల్ల స్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




వ్యవసాయ విశ్వవిద్యాలయం బిసి ఉద్యోగుల సంఘం నాయకుడు బిక్షపతి

## అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశ పెట్టడం పట్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం హర్షం

రాజేంద్రనగర్, మార్చి 17(ప్రభాత ఉదయం) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము సోమవారం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు .అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతుగా బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు మద్దతు తెలపడం యావత్ బీసీ సమాజానికి శుభ పరిణామం అన్నారు. ఈ బిల్లుకు మద్దతుగా సహకరించినందుకు అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అఖిలపక్షం తో సహా పార్లమెంట్ లో పోరాటం చేసి 42 శాతం బీసీ బిల్లును ఆమోదం చేస్తాము అని చెప్పడం బీసీ సమాజం సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగులు బీసీ నాయకులు అధ్యక్షులు పి.బిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఎం దశరథ్, ఉపాధ్యక్షులు ఎం.రమేష్, కార్యదర్శి ఎం కృష్ణ, సంతోష్ గౌడ్ ,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



శివరాంపల్లిలోని నైట్ షెల్టర్‌ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్




ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌కు వినతి పత్రం అందచేస్తున్న ప్రజలు

## నైట్ షెల్టర్ తనిఖీ

బుద్వేల్, మార్చి17(ప్రభాత ఉదయం): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో గల నైట్ షెల్టర్ ను సోమవారం ఉదయం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. నైట్ షెల్టర్ లో ఎంత మంది ఉంటున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. నైట్ షెల్టర్ లో కావాల్సిన వసతుల గురించి ఆరా తీశారు.

### ప్రజా వాణిలో రెండు దరఖాస్తులు

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో రెండు దరఖాస్థులు వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. తమ కాలనీలో వీధి దీపాలు వెలుగడం లేదని ఒకరు, తమ ఆస్తి పన్ను తగ్గించాలని మరొకరు దరఖాస్తు చేసుకున్నారన్నారు.



మహిళా అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యా సాగర్

## పౌష్టికాహారం తీసుకోవడం మంచిది

బుద్వేల్, మార్చి17(ప్రభాత ఉదయం): మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారినిదే కీలకపాత్ర అని ఫ్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్స్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్ పోస్టు గ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్ లు 21 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ, అధిక పురుగుమందుల వినియోగం వల్ల కూరగాయలు కూడా కలుషితం అవుతున్నాయన్నారు. తద్వార అనేక దుష్పలితాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకే ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మానసిక పోషకహార నాణ్యతలు, వ్యక్తిత్వ వికాసం పై ఉండే ప్రభావం అన్న అంశంపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధన సిబ్బంది పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఇంటిలోను మానసిక సమస్యలు వస్తున్నాయని డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. ఉభకాయం వంటి సమస్యలు సర్వసాధారణమయ్యాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం చాలా ఉపయోగకరమన్నారు. వర్శిటీ ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ టి. శశికళ మాట్లాడుతూ, రాష్ట్రంలోని వ్యవసాయదారుల్లో 68 శాతం చిన్న, సన్నకారు రైతులేనని తెలిపారు. ఆ కుటుంబాలలో పౌష్టికాహర లోపం ఎక్కువగా ఉంటుందన్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించడం చాలా అవరసం అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ సర్టిఫికెట్లు అం దజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ విజయలక్ష్మీ, క్యాష్ట్ సంచాలకులు డాక్టర్ టి.సుప్రజ, కోర్సు నిర్వాహణ బాధ్యులు డాక్టర్ పి.శ్రీదేవీ, డాక్టర్ పి.జానకి శ్రీనాథ్. డాక్టర్ జి.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.




## ఆశలకు 18వేలు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, మార్చి 17(ప్రభాత ఉదయం) ఆశా కార్యకర్తలు తెలంగాణ రాష్ట్రంలో గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కొత్తకోట మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18000 నిర్ణయించాలని పిఎఫ్,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దారు వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జే.భాగ్య, మంజుల,పుష్ప, సంతోష, గీత, వెంకటేశ్వరమ్మ, శ్వేత,చంద్రకళ,అర్చన, కాంచన, తదితరులు పాల్గొన్నారు.



ఎం ఎం పహాడీలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ తదితరులు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్

బుద్వేల్, మార్చి 17(ప్రభాత ఉదయం): రాజేంద్ర నగర్ సర్కిల్ ఎం ఎం పహాడీలో అజ్మత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్, నాయకులు నవాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. వందలాదిమంది ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడపరాదు

### కొత్తకోట ఎస్సై ఆనంద్

కొత్తకోట, మార్చి 17(ప్రభాత ఉదయం) మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని కొత్తకోట ఎస్సై ఆనంద్, కొత్తకోటట్రాఫిక్ ఎస్ఐ సురేందర్అన్నారు. సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 25 మందికి ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ నందు వీరికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాల కు ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు ఉన్నాయని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ మరియు డ్రైవింగ్ చేసేవారు లైసెన్స్,హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని చెప్పారు.





## ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పిస్తాము

### సొంత డబ్బులతో కుర్చీలు. వాటర్ బాటిల్స్ సింటెక్స్ ఏర్పాటు చేసిన శ్రీశైలం ముదిరాజ్

శంషాబాద్, మార్చ్. 17(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు కావలసిన వసతులను స్థానిక ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని శ్రీశైలం ముదిరాజ్ సొంత డబ్బులతో కల్పించారు. పెద్ద గోల్కొండ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని శ్రీశైలం ముదిరాజ్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు కుర్చీలను. విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను. పాఠశాలకు నీటి సరఫరా చేసేందుకు సింటెక్స్ ట్యాంకును సోమవారం అందజేశారు . ప్రభుత్వ పాఠశాల పై స్థానిక విద్యార్థులపై ఉన్న మమకారంతో వీటిని ఆయన తన సొంత డబ్బులతో అందజేసినట్లు తెలిపారు. పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన ఎలాంటి సదుపాయాలు అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమకూర్చడానికి కృషి చేస్తానని శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య స్థానిక నాయకులు పాండురంగారెడ్డి. ఎస్. నరసింహ. బి శేఖర్. సిహెచ్ శ్రీనివాస్. ఎన్ రవి. రాజేందర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, 17(ప్రభాత ఉదయం) జిల్లాలో నీటి నాణ్యతను నిరంతరం పరీక్షించి, శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ఎస్ -27 లో జిల్లా గ్రామీణ నీటి విశ్లేషణ మరియు ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ప్రయోగశాలలో ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, మైక్రోబయాలజీ ల్యాబ్, కెమికల్ అనాలిసిస్ ల్యాబ్,ట్రైట్రేషన్ ప్రాసెస్ తదితర విభాగాలను పరిశీలించారు. నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషించే విధానం,నీటిలో హానికరమైన సూక్ష్మజీవులు, రసాయనాల స్థాయిని గుర్తించేందుకు అందుబాటులో ఉన్న పరికరాల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శుద్ధమైన తాగునీరు నిరంతరం అందించేందుకు,నీటి నాణ్యతను ఖచ్చితంగా పర్యవేక్షించే లక్ష్యంతో జెజెఎం మార్గదర్శకాలు అనుసరిస్తూ, ఎన్ ఎ బిఎల్ అక్రిడిటేషన్‌కు అనుగుణమైన ప్రమాణాలతో జిల్లా స్థాయి నీటి నాణ్యత ప్రయోగశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా తాగునీటి నమూనాలను శాస్త్రీయంగా విశ్లేషించి,అందులోని రసాయనాలు మరియు సూక్ష్మజీవుల కాలుష్య స్థాయులను ఖచ్చితంగా గుర్తించవచ్చని తెలిపారు.గ్రామ స్థాయిలో బోరు బావులు, ఓపెన్ బోర్లు, చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై (%ూఔ%),మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుద్ధమైన తాగునీరు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు ఐడీఓసీ సముదాయంలో ప్రజలు, కార్యాలయ సిబ్బందికోసం త్రాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. కార్యాలయాన్ని సందర్శించే ప్రజలు, ముఖ్యంగా ప్రజావాణి వంటి కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా, స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు , ఆర్డీవో శ్రీనివాస రావు, డిపిఓ నాగేంద్రం,మిషన్ భగీరథ ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ డీకే అరుణ తో వివరాలను అడిగి తెలుసుకుంటున్న పోలీస్ అధికారి

## ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి చొరబడిన అగంతకుడు

### విచారణ చేసిన పోలీస్ అధికారులు

హైదరాబాద్, మార్చి 17(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఇంట్లో ఆగంతకుడి చొరబాటుపై దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా జూబ్లీహిల్స్ లోని ఎంపీ డీకే అరుణ ఇంటికి డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి, విచారణ అధికారులు, ఎంపీ డీకే అరుణ నివాసంలో ఆగంతకుడు తిరిగిన ఏరియాను పరిశీలించిన డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి, సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు ఎంపీ. డి అరుణతో మాట్లాడి వివరాలు పోలీసు అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆగంతకుడు ఎంటర్ అయిన ప్రదేశం, బయటకు వెళ్లిన ప్రాంతాలను అధికారులు పరిశీలించారు.

#### 3 బృందాలతో విచారణ


ఈ ఘటనపై సీఐ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు బృందాలు ఏర్పాటు చేశారు. ఎంపీ డీకే అరుణ ఇంటి సీసీ ఫుటేజ్, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆగంతకుడు ఎక్కడి నుంచి ఎంటర్ అయ్యాడన్న కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.రోడ్ నెంబర్ 45 నుంచి ఎంటర్ అయినట్లు పోలీసులు నిర్ధారించారు . సీసీ కెమెరాలు సీపీ, డీసీపీ, ఏసీపీ ఇతర పోలీసు అదికారులు పరిశీలించారు.



## శ్రీసేవాలాల్ మహారాజ్ మాలధారణ దీక్షలు ప్రారంభం

కేటిదొడ్డి,మార్చి17(ప్రభాత ఉదయం) ఆధ్యాత్మికత జీవనంతో మనశ్శాంతి కలుగుతుందని ప్రతి ఒక్కరూ దైవచింతలను అలవర్చుకోవాలని గుల్బర్గా గబ్బర్ వాడికి చెందిన శ్రీ బాల్ బ్రహ్మచారి తపస్వి బలిరమ్ మహారాజ్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ , శ్రీ జగదాంబ భవాని మాతా 21రోజుల మాల ధారణ దీక్షను సోమవారం కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఉమిత్యలా తండా, మల్లాపురం తండా, వాగుతండా, ఇర్కిచేడు తండా, గువ్వలదిన్నె తండా, పూజారి తండా, కొత్తపాలెం తండా, రంగాపురం తండా, బింగిదొడ్డి తండా, తదితర తండాలకు చెందిన 120 మంది భక్తులు మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాన్వి తాలూకా పురియా నాయక్ తండా కు చెందిన శ్రీఎంకప్ప పూజారి, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ఎం. రవి నాయక్, ఉపాధ్యక్షులు ఎన్. రవి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ధాన్యా నాయక్ తదితరులు, పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి17(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం గద్వాల పట్టణ పరిధిలో దౌదర్ పల్లి శివారులో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని బీజేపీ నాయకులు సందర్శించి, సిబ్బంది, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గద్వాలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 3 ఏండ్ల క్రిందట మెడికల్ కాలేజి శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని, గత ఏడాది నుంచి మొదటి బ్యాచ్ తో మెడికల్ కాలేజీలో తరగతులు ప్రారంభించారని పేర్కొన్నారు. హడావుడిగా మెడికల్ కాలేజీ ప్రారంభించారే కాని కాలేజీ లో పని చేసే సిబ్బందికి, విద్యార్థుల కు వసతులు కల్పించకుండా కాలేజిని ప్రారంభోత్సవం చేయడం దారుణమని మండిపడ్డారు. గద్వాల టౌన్ కి దాదాపు 5 కిలోమీటర్ల దూరం నిర్మించిన ఈ మెడికల్ కాలేజీకి ఎటువంటి భద్రతపరమైన చర్యలు లేకపోవడం అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అత్యంత శోచనీయం అని అన్నారు మెడికల్ కాలేజీకి పూర్తి స్థాయి కాంపౌండ్ ను నిర్మించక పోవడం, విద్యార్థులకు ప్లే గ్రౌండ్ లేకపోవడం, బాలురు, బాలికలకు హాస్టల్ వసతి లేకపోవడం, విద్యార్థులకు సంబంధించిన ఫుడ్ సప్లై టెండర్ నిర్వహించకుండా, ఎవరో ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడం దారుణమని అన్నారు. సమాజానికి వందేళ్లకు సరిపడా ఒక వైద్యులను తయారు చేసే మెడికల్ కాలేజీ కి వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యింది అని విమర్శించారు. ఒక డాక్టర్ చదవాలంటే విద్యార్థులు వారి జీవితాలనే త్యాగం చేసుకుంటారని, అటువంటి విద్యార్థులకు వసతులు కల్పించకపోతే ఎలా అంటూ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి నిప్పులు చెరిగారు. చదువుతో పాటు ఆటలు కూడా ఆడుకోవడానికి అన్ని వసతులు కల్పిస్తే వారి ఆలోచనల్లో మంచి మార్పు వస్తుంది చదవడానికి అనుకూలంగా ఉంటుందని భవిష్యత్ లో ఇంకా అడ్మిషన్లు కూడా పెరుగుతాయని రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు వస్తారని భవిష్యత్ ను దృష్టి లో ఉంచుకొని మెడికల్ కాలేజీలో అన్ని వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, కెకె రెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అల్లంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి , రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు బండల పద్మావతి, నాయకులు బండల వెంకట రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ రమాదేవి, మహిళ మోర్చా నాయకురాలు స్వప్న, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, కేటిదొడ్డి మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి, నాయకులు అనిల్ ,సంజీవ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,ఢిల్లీవాల క్రిష్ణ, గీత రెడ్డి, హానిమి రెడ్డి, దబ్బిలేటి నరసింహ, పాండు, మోహన్, పవన్, చెను గోనిపల్లి శ్రీను భగత్ ,గోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం





గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి17(ప్రభాత ఉదయం)ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

## ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి17(ప్రభాత ఉదయం) ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేరకు సోమవారం గద్వాల ఎమ్మార్వో కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18వేలు ఫిక్స్ వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ మాతా, శిశ మరణాలు తగ్గిస్తూ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచుతున్న ఆశ వర్కర్లు డిమాండ్ చేస్తున్న న్యాయబద్ధమైన ఫిక్స్ వేతనాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు సీఐటీయూ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీలనే అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇప్పటికే ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా ఆశాలపై అదనపు పని భారాలు మోపుతున్నారని దీని వల్ల ఆశాలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం ప్రసతి సెలవులు కల్పిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇప్పటికీ ఇచ్చిన హామీలకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రసూతి సెలవుల అమలుకు కూడా నోచుకోని దౌర్భాగ్య స్థితిలో ఆశాలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు ఆశ వర్కర్ల శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా వారిని శ్రమదోపిడి చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసేంతవరకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించేంతవరకు ఉద్యమిస్తామని తెలిపారు బుధవారం నాడు జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి జిల్లాలోని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో మల్లికార్జున్ కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మమ్మ నాయకులు సునీత నర్సింగమ్మ లక్ష్మి నాగ ప్రమీల రామాబాయ్ అభేధా శ్వేత జయలక్ష్మి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## పంతం నెగ్గించుకున్న పంతంగి రాజభూపాల్ గౌడ్

**పంతంగి చేతికి రంగారెడ్డి జిల్లా బిజెపి పగ్గాలు.**
**రాజభూపాల్ గౌడ్‌ను వరించిన జిల్లా బిజెపి అధ్యక్ష పదవి.**
**గ్రామ శాఖ అధ్యక్షుడు నుండి జిల్లా అధ్యక్ష స్థాయికి ఎదిగిన రాజభూపాల్ గౌడ్**
**జిల్లాపై మంచి పట్టు ఉన్న నాయకుడు**

శంషాబాద్, మార్చ్ 17( ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ పగ్గాలు పంతంగి రాజగోపాల్ కు దక్కాయి. శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కు జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం నిర్ణయం తీసుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకంగా మారిన రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది. అనేకమంది అతిరథ మహారాజులు ప్రయత్నం చేసినప్పటికీ దానిని పంతంగి రాజభూపాల్ గౌడ్ దక్కించుకున్నారు. రాష్ట్రీయ స్వయంసేవ ఒక సాంగ్తో విడదీయరాని అనుబంధం ఉన్న రాజగోపాల్ బాల్యదశ నుండి అందులో కొనసాగుతున్నారు. పాలమాకుల గ్రామపంచాయతీ బిజెపి అధ్యక్షుడిగా సభ్యుడుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. రాజగోపాల్ గౌడ్ తో పాటు ఆయన తల్లి. భార్య సుష్మా గౌడ్ గ్రామ సర్పంచులు గా కొనసాగారు. ఆయన శంషాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలు సేవలు అందించారు. ఇటీవల కాలంలో బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజగోపాల్ గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

మహబూబ్‌నగర్, మార్చ్ 17( ప్రభాత ఉదయం) రోజు రోజుకు ఎండలు ముదిరి పోతున్నాయి. ప్రచండ భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. గత వారం రోజులనుంచి జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మార్చి నెలలోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే మే నెలలో ఇంకెలా ఉంటాయో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక తప్పని సరి పరిస్థితుల్లో బయటికి వచ్చిన వారు మాత్రం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. గతవారం రోజుల నుంచి వేడి గాలులు విపరీతంగా వీస్తున్నాయి. నానాటికి పెరుగుతున్న ఎండలతో జిల్లాలోని ప్రజలు విలవిలలాడుతున్నారు. పనులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం 6 గంటలు దాటినా వేడి తీవ్రత తగ్గక పోవడటంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. గొడుగులు, హెల్మేట్‌లు పెట్టుకున్నా వేడినుంచి తప్పించుకోలేక పోతున్నారు. ఇక భవన నిర్మాణరంగ కూలీలతో పాటు పలు పనులు చేసే కార్మికులు ఎండ ప్రభావంతో సాయంత్రం వరకు డీలా పడి పోతున్నారు. దీంతో కొబ్బరి బోండాలు, చెరుకు రసాలు, పుచ్చకాయలకు డిమాండు పెరిగి పోయింది. ఇక జనాలతో కిటకిట లాడుతున్నాయి. పట్టణంలో చిరు వ్యాపారులు సైతం వేడినుంచి రక్షణ పొందడానికి తమ తోపుడుబండ్లను చెట్ల నీడకు తీసుకుపోయి సేదతీరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608